Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] AMARAVATI, THURSDAY, MARCH 8, 2018.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 8th March, 2018.

## L. A. BILL No. 1 of 2018

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH POLICE (REFORMS) ACT, 2014.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-Ninth Year of the Republic of India, as follows :-

Short title and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Police (Reforms) (Amendment) Act, 2018.

(2) It shall shall be deemed to have come into force with effect on and from the 26th December, 2017.

Amendment of long title (Act No. 9 of 2014)

2. In the Andhra Pradesh Police (Reforms) Act, 2014 (hereinafter referred to as the principal Act), for the long title, the following shall be substituted, namely :-

"AN ACT TO PROVIDE FOR SELECTION AND APPOINTMENT OF DIRECTOR GENERAL OF POLICE (HEAD OF POLICE FORCE) AND MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.".

Amendment of section 3.

3. In the Principal Act, in section 3, for sub-sections (1) and (2), the following shall be substituted, namely :-

"(1) The Director General of Police (Head Of Police Force) shall be selected by the State Government from amongst officers of the Indian Police Service in the rank of Director General of Police on the basis of their length of service, very good history of service, professional knowledge and ability to lead Police Force in the State.

Central Act No. 61 of 1951.

(2) The Director General of Police (Head Of Police Force) appointed under sub-section (1) shall have a tenure in accordance with the rules made under the All India Services Act, 1951.".

Repeal of Ordinance No. 4 of 2017.

4. The Andhra Pradesh Police (Reforms) (Amendment) Ordinance, 2017 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Supreme Court of India in its Judgement in Prakash Singh Vs. Union of India [(2006) 8 SCC 1] directed that every State should enact a new Police Act and also gave directions to the State Government on the following issues till a new legislation is enacted, namely :-

1. State Security Commission
2. Selection and minimum tenure of Director General of Police
3. Minimum tenure of Inspector General of Police and other officers.
4. Separation of investigation.
5. Police Establishment Board.
6. Police Complaints Authority.

2. In order to comply with the directions of the Hon'ble Supreme Court, the Legislature of Andhra Pradesh have enacted a law in respect of Police Reforms, the Andhra Pradesh Police (Reforms) Act, 2014. Sub-section (1) of section 3 of the above Act, provides that the Government shall appoint Director General of Police (Head of Police Force) from amongst the three senior most police officers of the Department empanelled by the Union Public Service Commission having regard to length of service, very good record and range of experience for heading the police force. Sub-section (2) provides that the Director General of Police shall hold the post for a minimum period of two years, irrespective of the date of his retirement on attaining the age of superannuation.

3. The Supreme Court in Citizens for Justice and Peace and State of Gujarat (W.P.(C) No. 219 of 2016 dated : 13-01-2009) held that an appointment of Government servant in the prerogative of the particular Government, particularly, when it is a sensitive oppointment of General of Police.

4. It is decided to select the Director General of Police (Head of Police Force) by the State Government from among the officers of the Director General of Police. The Director General of Police shall have tenure in accordance with the rules made under the All India Services Act, 1951. It is, decided to amend the Andhra Pradesh Police (Reforms) Act, 2014 suitably.

5. As the Legislature of the State is not then in session having been prorogued and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Police (Reforms) (Amendment) Ordinance, 2017 (Andhra Pradesh Ordinance 4 of 2017) was promulgated by the Governor on the 25th December, 2017.

6. The Bill replaces the above Ordinance to give effect to the above decision.

**NARA CHANDRA BABU NAIDU,**
Chief Minister.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Police (Reforms) (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRA BABU NAIDU,**
CHIEF MINISTER.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, మార్చి 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018 లోని 1వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) చట్టము, 2014ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి, ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2017, డిసెంబరు 26వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) చట్టము, 2014లోని దీర్ఘ నామమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :- దీర్ఘ నామమునకు సవరణ. (2014లోని 9వ చట్టము).

> "పోలీసు డైరెక్టరు జనరలు (పోలీసు బలగము అధిపతి) యొక్క ఎంపిక మరియు నియామకమును, మరియు అందుకు సంబంధించిన లేదా దానికి అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.".

3. ప్రధాన చట్టములోని, 3వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా :- 3వ పరిచ్ఛేదమునకు సవరణ.

> "(1) రాష్ట్రములోని పోలీసు బలగమును నడిపించుటకు, వారి సర్వీసు కాలమును, సర్వీసులో చాలా మంచి చరిత్ర కలిగి ఉన్న, వృత్తిపరమైన పరిజ్ఞానము మరియు సామర్థ్యము ఆధారంగా పోలీసు డైరెక్టరు జనరలు హోదాలోని భారతీయ పోలీసు సర్వీసు యొక్క అధికారులలో నుండి, పోలీసు డైరెక్టరు జనరలును (పోలీసు బలగము అధిపతిని) రాష్ట్ర ప్రభుత్వము ఎంపిక చేయవలెను.

1951లోని 61వ కేంద్ర చట్టము.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన పోలీసు డైరెక్టరు జనరలు (పోలీసు బలగము అధిపతి) అఖిల భారత సర్వీసుల చట్టము, 1951 క్రింద చేయబడిన నియమములను అనుసరించి, తన పదవీ కాలమును కలిగి ఉండవలెను.".

2017లోని 4వ అధ్యాదేశము రద్దు.

**4.** ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) (సవరణ) అధ్యాదేశము, 2017 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రతీ రాష్ట్రం ఒక కొత్త పోలీసు చట్టాన్ని తీసుకురావాలని ప్రకాష్‌సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [(2006) 8 ఎస్‌సిసి 1)] కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో ఆదేశించింది. మరియు కొత్త శాసనాన్ని చేసే వరకు ఈ క్రింది అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలను కూడా జారీ చేసింది; అవేవనగా :-

1. రాష్ట్ర భద్రతా కమీషను
2. పోలీసు డైరెక్టరు జనరలు ఎంపిక మరియు కనీస పదవీకాలం
3. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు మరియు ఇతర అధికారుల కనీస పదవీకాలం
4. దర్యాప్తు విభజన
5. పోలీసు వ్యవస్థాపక బోర్డు
6. పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సంస్థ

2. గౌరవ సర్వోన్నత న్యాయస్థానపు ఆదేశాలను పాటించడానికి గానూ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి, పోలీసు సంస్కరణలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) చట్టం, 2014ను చేసింది. పోలీసు బలగానికి అధిపతిగా ఉండడానికై సర్వీసు కాలావధి, అత్యుత్తమ రికార్డు మరియు అనుభవ పరిధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను రూపొందించిన జాబితా నుండి శాఖలోని ముగ్గురు అత్యంత సీనియర్ పోలీసు అధికారులలో నుండి ఒకరిని పోలీసు డైరెక్టరు జనరలు (పోలీసు బలగము అధిపతి)గా నియమించాలని పై చట్టంలోని 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) నిబంధిస్తోంది. పదవీ విరమణ వయసు వచ్చిన మీదట, ఉద్యోగ విరమణ తేదీతో సంబంధం లేకుండా, పోలీసు డైరెక్టరు జనరలు కనీసం రెండు సంవత్సరాల కాలావధిపాటు పదవిలో ఉండాలని ఉపపరిచ్ఛేదం (2) నిబంధిస్తున్నది.

3. ప్రభుత్వ ఉద్యోగి నియామకం అనేది ముఖ్యంగా పోలీసు డైరెక్టరు జనరలు వంటి సున్నితమైన నియామకం విషయంలో, అది అట్టి ప్రభుత్వ విశిష్టాధికారంగా ఉంటుందని 'సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ మరియు స్టేట్ ఆఫ్ గుజరాత్' (డబ్ల్యు.పి( సి) నెం. 219/2016, తేది : 13-01-2009)లో సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడినది.

4. పోలీసు డైరెక్టరు జనరలు అధికారులలో నుండి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు డైరెక్టరు జనరలును (పోలీసు బలగము అధిపతి) ఎంపిక చేయాలని నిర్ణయించడమయినది. అఖిల భారత సర్వీసుల చట్టం, 1951 క్రింద చేసిన నియమముల ననుసరించి పోలీసు డైరెక్టరు జనరలు పదవీకాలం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) చట్టం, 2014ను తగిన విధంగా సవరించాలని నిర్ణయించడం జరిగినది.

5. రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ, ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) (సవరణ) అధ్యాదేశము, 2017 (2017లో 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను గవర్నరు, 2017 డిసెంబరు 25వ తేదీన జారీ చేశారు.

6. పై నిర్ణయాన్ని అమలుపరచడానికిగానూ పై అధ్యాదేశము స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడమయినది.

నారా చంద్రబాబు నాయుడు,

ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పోలీసు (సంస్కరణల) (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**నారా చంద్రబాబు నాయుడు,**
ముఖ్యమంత్రి.

**ఎమ్. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- x ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.